
కీర్తనలు

# శ్యామశాస్త్రి కృతులు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org    Mobile App: Free Gurukul    email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul    Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# శ్రీ శ్యామశాస్త్రి కృతులు


సంకలన, పరిశోధన కర్తలు

టి. ఎస్. పార్థసారథి

భావరాజు నరసింహారావు



త్రివేణి పబ్లిషర్సు

మచిలీపట్నం

# కీర్తనల అకారాది సూచిక



| కీర్తన | రాగము | తాళము | పుట |
|---|---|---|---|
| 1. ఓ జగదంబ | ఆనందభైరవి | ఆది | 26 |
| 2. కనకశైల విహారిణి | పున్నాగవరాళి | ఆది | 16 |
| 3. కరుణానిధి | తోడి | ఆది | 14 |
| 4. కరుణజూడు | శ్రీరాగము | ఆది | 25 |
| 5. కరుణ జూడవమ్మ | వరాళి | ఆది | 36 |
| 6. కామాక్షి ( స్వరజతి ) | భైరవి | చాపు | 8 |
| 7. కామాక్షినీదు ( స్వరజతి ) | యదుకుల కాంభోజి | త్రిపుట | 6 |
| 8. కామాక్షి బంగారు | వరాళి | చాపు | 36 |
| 9. జనని నతజన పరిపాలిని | సావేరి | ఆది | 20 |
| 10. తరుణం ఇదమ్మా | గౌళిపంతు | ఆది | 18 |
| 11. తల్లి నిన్ను నెర | కల్యాణి | మిశ్రచాపు | 38 |
| 12. త్రిలోకమాతా | పరజు | మిశ్ర లఘు | 19 |
| 13. దయానిధే ( వర్ణము ) | బేగడ | ఆది | 13 |
| 14. దేవి బ్రోవసమయము | చింతామణి | ఆది | 38 |
| 15. దేవి నీపదసారసములు | కాంభోజి | ఆది | 33 |
| 16. దురుసుగా | సావేరి | ఆది | 20 |
| 17. నన్నుబ్రోవు లలిత | లలిత | చాపు | 23 |
| 18. నన్నుబ్రోవరాదా | జనరంజని | త్రిపుట | 36 |
| 19. నిను వినాగామది | పూర్వకల్యాణి | చాపు | 37 |
| 20. నిన్నే నమ్మినాను | తోడి | త్రిపుట | 14 |

| | | | |
|---|---|---|---|
| 21. నిన్నువినా మఱిగలదా | ఆభేరి | రూపకము | 32 |
| 22. నీలాయతాక్షీ | మాయామాళవగౌళ | త్రిపుట | 18 |
| 23. పరాకేల | కేదారగౌళ | ఆది | 34 |
| 24. పార్వతి | కల్గడ | రూపకము | 17 |
| 25. పాలించు కామాక్షి | మధ్యమావతి | ఆది | 31 |
| 26. పాహి శ్రీగిరిరాజసుతే | ఆనందభైరవి | రూపకము | 27 |
| 27. పాలించవమ్మా | ముఖారి | ఆది | 30 |
| 28. బిరాన వరాలిచ్చి | కల్యాణి | రూపకము | 39 |
| 29. బ్రోవవమ్మా | మాంజి | చాపు | 24 |
| 30. బ్రోవ సమయము | పున్నాగవరాళి | ఆది | 16 |
| 31. మరి వేరెగతి | ఆనందభైరవి | చాపు | 29 |
| 32. మాయమ్మ నను | నాటకురంజి | ఆది | 33 |
| 33. మాయమ్మయని | ఆహిరి | ఆది | 13 |
| 34. మీనలోచని | ధన్యాసి | త్రిపుట | 15 |
| 35. రావే హిమగిరి (స్వరజతి) | తోడి | ఆది | 1 |
| 36. శంకరి శంకురు | సావేరి | రూపకము | 22 |
| 37. శంకరి శంకరి | కల్యాణి | అట | 40 |
| 38. సరోజదళనేత్రి | శంకరాభరణము | ఆది | 35 |
| 39. సరియెవ్వరమ్మ | భైరవి | ఖండజంప | 24 |
| 40. సామినిరమ్మనవే (వర్ణము) | ఆనందభైరవి | ఖ. అట | 11 |
| 41. హిమాద్రిసుతే | కల్యాణి | రూపకము | 40 |
| 42. హిమాచల తనయ | ఆనందభైరవి | చాపు | 30 |

# మేళకర్త జన్యక్రమమున కీర్తనలు


| రాగము | కీర్తన | తాళము | పుట |
|---|---|---|---|
| తోడి | కరుణానిధి | ఆది | 14 |
| | నిన్నే నమ్మినాను | త్రిపుట | 14 |
| | రావే హిమగిరి (స్వరజతి) | ఆది | 1 |
| ధన్యాసి | మీనలోచని | త్రిపుట | 15 |
| పున్నాగవరాళి | కనకశైల విహారిణి | ఆది | 16 |
| | బ్రోవ సమయము | ఆది | 16 |
| కల్గడ | పార్వతి | రూపకము | 17 |
| ఆహిరి | మాయమ్మయని | ఆది | 17 |
| మాయామాళవగౌళ | నీలాయతాక్షి | త్రిపుట | 18 |
| గౌళిపంతు | తరుణం ఈదమ్మా | ఆది | 18 |
| పరజు | త్రిలోకమాతా | మిశ్రలఘు | 19 |
| సావేరి | జనని నతజన పరిపాలిని | ఆది | 20 |
| | దురుసుగా | ఆది | 20 |
| | శంకరి శంకురు | ఆది | 22 |
| లలిత | నన్నుబ్రోవు లలిత | చాపు | 23 |
| భైరవి | కామాక్షి (స్వరజతి) | చాపు | 3 |
| | సరి యెవ్వరమ్మ | ఖ. జంప | 24 |
| మాంజి | బ్రోవవమ్మా తామస | చాపు | 24 |
| శ్రీరాగము | కరుణజూడు | ఆది | 25 |
| ఆనందభైరవి | ఓ జగదంబ | ఆది | 26 |

| | | | |
|---|---|---|---|
| | పాహి శ్రీగిరిరాజసుతే | రూపకము | 27 |
| | మరి వేరెగతి | చాపు | 29 |
| | హిమాచల తనయ | చాపు | 30 |
| | సామిని రమ్మనవే (వర్ణము) | ఖ. ఆట | 11 |
| ముఖారి | పాలింపవమ్మా | ఆది | 30 |
| మధ్యమావతి | పాలించు కామాక్షి | ఆది | 31 |
| ఆభేరి | నినువినా మరిగలదా | రూపకము | 32 |
| కాంభోజి | దేవి నీదు పదసారసములు | ఆది | 38 |
| యదుకుల కాంభోజి | కామాక్షి నీదు (స్వరజతి) | త్రిపుట | 6 |
| నాటకురంజి | మాయమ్మ నన్ను | ఆది | 33 |
| కేదారగౌళ | పరాకేల | ఆది | 34 |
| శంకరాభరణము | సరోజదళనేత్రి | ఆది | 35 |
| బేగడ | దయానిధే ( వర్ణము ) | ఆది | 13 |
| జనరంజని | నన్ను బ్రోవరాదా | త్రిపుట | 36 |
| వరాళి | కరుణ జూడవమ్మ | ఆది | 36 |
| | కామాక్షి బంగారు | చాపు | 36 |
| పూరికల్యాణి | నిను వినాగామరి | చాపు | 37 |
| చింతామణి | దేవి బ్రోవ సమయము | ఆది | 38 |
| కల్యాణి | తల్లి నిన్ను నెఱ | మిశ్రచాపు | 38 |
| | బిరాన వరాలిచ్చి | రూపకము | 39 |
| | హిమాద్రిసుతే | రూపకము | 40 |
| | శంకరి శంకరి | ఆట | 40 |



శ్రీ కంచి కామాక్షిఅమ్మవారు

# శ్రీ శ్యామశాస్త్రి కృతులు

## స్వరజతి

తోడిరాగము - ఆదితాళము

ప. రావే హిమగిరికుమారి కంచి కామాక్షి వర
దా మనవి వినవమ్మ శుభమిమ్మ మా యమ్మ.

చ. నతజనపరిపాలిని యనుచు నమ్మితిని సదా బ్రోవ
మదమత్త మహిషదానవమర్దని వెతదీర్చవె దురముగను
కామపాలిని నీవెగతియని కోరితి కొనియాడితి వేడితి
కామితార్థఫలదాయకి యనేటి బిరుదిమహిలో నీకే తగు
కమలముఖి దరగళ ఘనలీలకచభరా మృగవిలోచన
మణిరదనా
గజగమనా మదిలో నిను సదా దలచుకొని నీ ధ్యానమె తల్లి
శ్యామకృష్ణనుత విను నాచింతను వేవేగదీర్చభయ
మియ్యావే
కల్యాణి కంచికామాక్షి నీ పాదమే దిక్కు

దా ; ; నీ ; ; ; ; ని గ రి ని ద _ మా , దా , ని _ స దా నీ స ద ని ॥
రా వే హి మ గి రి కు _ మా రీ కం _ చి కా మా క్షి అం బ

దా . . . . . . . . . . . ని _ స దా నీ స ద ని
రా కం చి కా మా క్షి వ ర

పా ; ; ; ; ; ని ద ని స _ రి గా మ గ రి గా _ మా ; గా రి ని ॥
దా మ న వి వి _ న వ మ్మ శు భ మి _ మ్మా మా య మ్మ

దా ; ; నీ ; ; నిగరిస _ స _ నిసరిసానిదా , దని _ సదాగరిసా ॥
రా . . వే . . హిమగిరి _ కు _ మా . . రి కం చి కా మా క్షి

దనిసరిగరిగా ; , గమగరిస _ రీ ; ; రిస _ నిసదా , సాని ॥
నతజనపరిపా లినివను చు _ నం మితి _ నిసదా బ్రోవ

మగరిపా _ రిసనిదా ; నిసరీ _ సనిదానిసా , _ , గరిదగరిసని ॥
మదమత్త మహిపదా నవమ ర్దని వెతదీ ర్చవేదురమాగను

గామపా , మదనీ , నిదమగరి _ గారిసా , _ పమ _ గారిసదాని స ॥
కామపా లినినీ వేగతియని _ కోరితి గాని యాడితి వేడితి

గామదామ _ గమదా , _ నిదమగా , _ మగరిపా , మ _ గరినీ , గరిస ॥
కామితార్థ ఫలదా _ యకియనే _ టి బిరుదీమ హిలోనీ _ కేలగు

గమనిదమ _ గమదమ _ గదమా గరిస _ పమా రిగమగా _ మగరిని _ సరిగా ॥
కమలముఖి _ దరగళ _ ఘనలీ లకచ _ భరా మృగవి లో _ చనమణి రదనా

గరిగమదా మదినీదని _ సదాద _ నిద గరి నీ , ద _ ; మ _ గారిస ॥
గజగమన _ మదిలోనిను _ సదాత లచుకొని నీ ధ్యా న _ మేతల్లి

దాదనీ దనిస నిద _ నీ , గారి _ నిసా పాగరీ , _ సనిద సనిదా ॥
శ్యామకృష్ణనుతవిను _ నా చింత _ నువే వేగతీ _ ర్చభయ మియ్యవే

; పా , దా , నీ , సారిగా , _ గా , మా దా _ నీ దామ గారి ॥
క ల్యా ణి కం చికా మా క్షి నీ పాదమేదిక్కు

## స్వరజతి

భైరవిరాగము - చాపుతాళము

ప. కామాక్షీ అనుదినము మరవక
నే నీపాదము లే దిక్కనుచు నమ్మితిని శ్రీ కంచి ॥ కామాక్షీ

చ. కుందరదనా కువలయనయనా తల్లీ రక్షించు ॥ కామాక్షీ
కంబుగళ నీరదచికురా విధువదనా మాయమ్మా॥ కామాక్షీ
కుంభకుచమదమత్తగజగమ పద్మభవహరిశంభునుతపద
శంకరీ నీవు నా చింతల వేవేగ దీర్చవమ్మా వినమ్మా
॥ కామాక్షీ

భక్తజనకల్పలతికా కరుణాలయ సదయా గిరితనయ
కావవే శరణాగతుడుగద తామసము సేయక వర మొసగు॥

పాతకములను దీర్చి నీ పదభక్తి సంతత మీయవే
పావనిగదా మొరవినదా పరాకేల నమ్మా వినమ్మా॥

దురితహారిణి సదానతఫలదాయకి యని బిరుదు భువి
లో గలిగిన దొరయనుచును వేదము మొఱలిడగ విని॥

నీపవననిలయా సురసముదయాకర విధృతకువలయ మద
దనుజ వారణమృగేంద్రార్చితకలుషదహనఘనా అప
రిమిత వైభవముగల నీస్మరణ మదిలో దలచిన జనాదులకు
బహుసంపదల నిచ్చే విపుడు మా కభయ మీయవే॥

శ్యామకృష్ణసహోదరి శివశంకరి పరమేశ్వరి
హరిహరాదులకు నీమహిమలు గణింప తరమా సుతు
డమ్మా యభిమానము లేదా నాపై
దేవి పరాకేలనే బ్రోవవే యిపుడు శ్రీభైరవి ॥ కామాక్షి ॥

నీ , _ ; దా । ; , _ ; పా । ; , _ ; ద ని । పా , _ ; సారిగ ॥
కా మా । క్షీ । అం । బ అంబ

రిసనీ , _ ; ని ద । ; , _ ; ద దనిపా । ; , ; దని । సరిగ _ మపమగ ॥
కా మా క్షీ అను । దినము _ మఱవక

రీ , _ ; నీ । సారి , గమపా । దనిస _ నీదప । మగా ; రీస ॥
నే నీ । పాద ములె ది । క్కనుచు _ నమ్మితి । ని శ్రీ కంచి

రిసనీ , _ ; నిద । దా , ; దనిపా । ; , ; దని । సా ; ; ॥
కా . . మా , . క్షీ , . అం బ .

పారి నిసరీ । , _ ని రి _ సనిదప । మా, ; పా । దా _ నీ సారి ॥
కుందరదన । , కువ _ లయనయ । నా, త ల్లి ర క్షిం ప

రీగ _ రిగసా । , _ నిగరిసరీ । , _ నిరిసనిదా । , _ నీ, గారి ॥
కంబు _ గళనీ రద-చికుర । విధువదన । , మా యమ్మ

గామ _ గరిసరి । నీస _ నిసరిగ । మాప _ గరిగమ । పాద మగరిస ।
కుంభ కుచమద । మత్త _ గజగమ । పద్మ భవహరి । శంభు నుతపద ॥

నీస నీగా । రి _ గా _ మాపద । నీనీదపా । పా మగరీస ॥
శంక రీ నీ । వు నా చింతల । వేవేగదీ । ర్చి మ్మువినమ్మ

మాప _ నిదమా । పదప _ మాగరి । గామపా _ గమ । పా_గపమగరి ॥
భ క్త జనక । ల్పలతి కాకరు । ణాలయా సద । యా గిరి తనయ

నీ సరీ నిస | రీ _ ని సరిగమ | పా _ దనిసపా | సనిదప మగరి ॥
తా పసే శర | ణాగతుడుగద | తా మసముచే | యక వర మొసగు

పాద పమ గరి | గామ పామగ | రిగ _ మాగరి | నీ సరీ ; ॥
పాతకములను | దీర్చి నీ పద | భక్తి _ సంతత | మీయవే

గా గపా మగ | గరిసనిసా రిగరిగ సరీ, | రిగమా గరి | రిసనీ ॥ సరీ ॥
భక్తి సంతత | మీ . . య వే......భక్తి సంతత | మీ...యవే

గా మ గరిసా | , _ పమ గరిసా | రి సా నీ దప | , మా గ రీ స ॥
పా వ ని త దా | మొఱ విన దా | -ప రా కే ల న | మ్మా వి న మ్మ ॥

దప నిదాపమ | గారి _ గమపద | సా , ; మ గ | మప మగరి గమ ॥
దురి తహారిణి | సదా నతఫల | దా యకి | యని బిరుదు భువి

గా, ; రి గ | మగ _ రిగ సరిని | పా, ; గ రి | సనిద పమగరి ॥
లో గ లి | గిన దొరయనుచు | వే దము | మొఱలిడగవిని ॥

నీ రి స రి నిరి | నీ_ద పదమప | గారి సరి నిస | రి గ మ పా మమ ॥
నీప వన నిల | యా_సురస ముద యాకరవిధృత | పవల యా . మద

సనిదపామగ | రి సా నీ ద ని | సరిగమ పమగ | రీ , ; ని స ॥
దనుజవారణ | మృగేంద్రార్చిత | కలుషదహానఘ న అప

రిగమపా_సరి | గమపదామప | గరిగమా_పమ | పదనిసా_పద ॥
రిమిత వై భవ | ముగల నీస్మర | ణమదిలో దల | చిన జనా దుల

నిసరిగా _ మ గ | రిపా _ నీదప | గరీ, స నిద | పా, ; గరి ॥
పబహుసం పద | ల ని చ్చేవిపు | డుమాకభయ | మీ యవె ॥

సాగరీని_రి | సారి నీదమ | పాద నీదని | పా, ; గ రి ॥
శ్యామకృష్ణస | హోదరీ శివ | శంక రీ ప ర | మే శ్వరి

పరిస నీదప । మ గా మగరిప । నిసా, రి గమ । పా, ; గమ ॥
హరిహరాదుల । వ నీ మహిమలు । గణిం పతర । మా సుతు

గా, రి సని । సా, ; పమ । పా, ; దా ।, నీ సా ॥
డ మ్మా అఖి । మా నము । శే దా । నా పై ॥

రీ ; గా । మ గా రి గ రి । సారి నీ ద ప । మగారీ గరి ॥
శే షీ ;। ప రా శ క్తి నె । బ్రోవ వే యిపు । డు శ్రీ భైరవి ॥

## స్వరజతి

### యదుకులకాంభోజిరాగము - త్రిపుటతాళము

ప. కామాక్షీ నీదుపదయుగమే స్థిరమని నే
నమ్మియున్నాను నా చింతలన్ని దీర్చ్వమ్మ ॥ కామా ॥

చ. అంబ నన్ను బ్రోవసమయము వినుమా
పతితపావనిగ ॥ కామా ॥

అనుదినము శరణమని నిన్నే వేడుకొని
యుండే సుతుడమ్మ సదయ ॥ కామా ॥

సరసిజాసన హరీశవినుతపాదా నాతోవాదా ॥ కామా ॥

కమలదళసమనయనా కచజితజఘన
శశధరనిభవదనా ॥ కామా ॥

మానవతి నిను సదా మదిదలంచిన
మానవుల కెల్ల ఫలమొసగే
బిరుదుగల దేవతయని నే వినబడి
నీవె గతియనుచు ॥కామా॥

పావని పురహరుని రమణి పార్వతి సకలజనని
పాతకములను విడిగాదీర్చి వరమొసంగుము ॥కామా॥

కనకగిరిసదన నినుగొలిచిన
జనములకు దినదినము
వరమొసగేవని శ్రుతులు మొఱలిడగా
మొఱలువిని వినివిని ॥కామా॥

బాలకిసలయ చరణ నిమిషము
తాళనిక విని మదగజ గమన
తామసము సేయక నే నన్నిపుడు
బ్రోవుము పరాత్పరి ॥ కామా ॥

కుందముకుళరద సురబృంద వినుతపద
భువిలో వరదాయకిగద నా మొరలు
చెవులకు వినవా గిరిసుత ॥ కామా ॥

నీవలనేగలదా నెరదాతవు ఈ జగతిలో
నీదుపద సారసములు ఈ భవజలధికి
తరియనుచు మిగుల ॥ కామా ॥

కమలసంభవ సురమునీంద్రులచేతను
నిను బొగడుటకు తరమమ్మా శుభమిమ్మా నిను నమ్మితిని
శ్యామకృష్ణ సోదరి దురముగను కరుణ సలుపుమికను
॥ కామా ॥

పా ; ; । ; ; _ స పా, ॥ ; ; ; । ; ; _ ; దా ॥
కా . . । . . _ మా . ॥ . . . । . . . . క్షి ॥

దా పా ; । ; ; _ రీ పాద ॥ పమమా గాగస । రీ రిమ _ మగ గరి ॥
నీ . । . . _ పద. ॥ యు. గము. । ధీర. _ ము. ని. ॥

రి గారీ । ; ; _ రీ పా ॥ దా స దా పా । స రీ, _ మా పా ॥
నే . . । న . ॥ మ్మి. యు. । న్నా . _ ను నా ॥

; దా ; । దా ని స, ని దా ॥ , ని ప ప మ మా । ; మగ _ రీ మ గ ॥
చిం । త లె . . ల్ల ॥ ను. దీ . । ర్చ. . మ్మ. ॥

; పా రీ । రి స రీ ప _ ప మ మా ॥ గా గ స . సరి । మా గా _ మ గ మరి ॥
అం బ । న. న్న. బ్రో. _ ॥ వ స . ము. । య ము వి . ను .॥

రి స రీ ; । ; ; _ దా పా ॥ దా దా ; । ; పా _ రీ గ మ గా ॥
మా . . । . . ప తి ॥ త పా । వ వి గ ॥

పా రీ రి ప । ప మ మ గ _ గ స రీ ॥ రీ మ గ మ రి । రి స స ని _ స రీ, ॥
అ ను ది. । న. ము. _ శ . ర ॥ ణ. మ. ని । ని. ను. కే. ॥

రీ గ రి స పా స ప । దా ; _ దా దా ॥ ద ప మ పా మ । గ రి రీ _ రీ ప మ గ ॥
ము. కొ. . వి. । యా _ న్న ను. ॥ తు. డ . . । మ్మ. స _ ద. య. ॥

రి స రి పా మ గ । స రీ స ని ద పా ॥ దా ; దా _ పా మా, గా రి ॥
సు ర పి జా స వ । హ రీ శ వి ను త ॥ పా దా _ పా తో జా దా ॥

గ ప రి ప మ మ గ । గ రిస _ స ని ద ప । ద దా ; ద ద । ప ప మ మ _ గ గ రి ॥
క ము ల ద ళ సమ । న యన _ క చ జిత । జఘ నాళశ । ధర నిభ _ వద న॥

ధా పనిదమప । దపా _ మగరిస । పా రి పరిమా । గ _ రి మగరిరీ ॥
మా నవతి నిను । సదా _ దలచిన । మా నవుల కె । ల్ల _ ఫల మొసగే ॥

ససరి _ ససరీ ।, పపదదపా ।, పపదదపా ।, నిదపమగరి ॥
బిరుదు _ గలజే ।, వరయని నే ।, వినబడినీ ।, వెగ తియనుచు ॥

పా, ; _ మప । నిదపమగరిగ ॥ రీ, ; _ పా ॥ రిప _ మగ స _ రిగ ॥
పా  వని । పురహరుని రమ ॥ ణీ, ; _ పా ॥ ర్వతి _ సక ల _ జన ॥

పా, ;  పా । దసరిమ పదద ॥ సా, ; _ పా ॥ రి సనిదపమ  గ ॥
ని  పా । లకము లనువిడి ॥ గా  ది ॥ ర్చి వర మొసగుము ॥

పమప  నిదమప । నిదప _ మగ రిగ ॥
శనక _ గిరిసద । నని నూ _ కొ లిచిన ॥

సనరి _ సరిపప । మగస _ రిమగరి ॥
జనము _ లడదిన । దినము _ శుభ మొసగ ॥

రీ, ; పప । ద దస _ సరిమప ॥ దా, ; పద । రి సనిదప _ మగ ॥
గే వని । శ్రుతులు _ మొరలిడ ॥ గా మొల । లు వినివిని _ విని ॥

పా దదసపద । ససనిద _ దపమ ॥
బా లకిసలయ । చరణని  మిషము ॥

పా సనిదమప । నిదదపమగరి ॥
శా శనిక విని । మదగజగ మన ॥

సా రిసరిమా । పమ _ పదా పద ॥ రి సా ; మప । ద పా ; మగ ॥
శా మనము చే । యక నేనన్ని పు ॥ డుబ్రోవుము । శరా త్పరి ॥

దా పమగరిమ । గా, ; సరి ॥ మా గరిసనిద । పా, ; ; ॥
కుంద ముకుళ రద । దా  మర ॥ బృంద వినుత పద । దా  ॥

ద ద స ప ద సా ।, ప ప ద ద సా ॥
భు వి లో వ ర దా । య శ గ ద నా ॥

గ రి స ని ద ప మ । గ రి స ని ద ప ద ॥
మొఱలు చెవులను । వి న వ గి రి సు తే ॥

దా ప మ గ రి మ । గా, ; రి గ ॥ రీ, ; స రి । సా స ని ద పా ॥
నీ వ లె వే గ ల । దా నెఱ ॥ దా త వు । ఈ జ గ తి లో ॥

దా స ప ద సా । రి మ ప ద సా ॥ గ రి స ని ద ప రి । స ని ద ప మ గ రి ॥
నీ దు ప ద సా । ర స ము లు ఈ ॥ భ వ జ ల ధి కి త । రి య ను చు మి గు ల ॥

స రి గ సా _ గ రి । స ని ద పా ద ద ॥
క మ ల సం భ వ । సు ర ము నీం ద్రు ల ॥

సా, ; స రి ॥ స ని ద ప మ గ రి ॥
చే త ను ॥ ని ను జో గ డు ట కు ॥

స రి మా, మ గ మ ॥ పా ప మ ప దా ॥
త ర మ మ్మ శు భ ॥ మి మ్మ ని ను న ॥

ప ద ద సా సా ॥ రీ గ సా మ గ ॥
మ్మి తి ని శ్యా మ ॥ కృ ష్ణ సో ద రి ॥

రి స ని ద ప _ మ గ ॥ రి స ని ద ప _ గ రి ॥
దు ర మా న ను కే యు ॥ ణ స లు పు మి _ క ను ॥

పా, ; పా ॥, దా ; సా ॥
శా మా ॥ శ్రీ , ॥

ఆనందభైరవి రాగము ఆ..

; ; ; ; సదపమగరిగమపమగమ । గరిగరిసా ; ; నిసగరిసరిసనినీ । నీసగా, రిగమా । గమదపమపమ ॥
సా మి. ని.... రం,....... ... .మ. న.......॥

గగమా ; ; । సనిసనిసగరిగమాగ । మపాదమపగమగరిగరిసా, దపాద । మపగమాగరిస । నిసాదపమగమ ॥
వే సా.......... ర సా...... క్షి.. .... ... ఈ.....వే.॥

గారీగా ; । ససదపమగమపమా, గప । మగమగా, గమపగరిసా, సరిసనిని । నీసనిసగరిగ । గమాదపమపమ ॥
శ.. శా,...... .... ము. ని.. గ.... ....... ..న్న....॥

గగమా ; ; । పమపసానిసమాగమగ । రిగరిసా, సగరిసరిసనినినీసా । సాసా ; సని । దపాదపమాగ ॥
..మా శాం...చి. వా.. సు.డై.న..(శ్రీ). వర దరా... జ ॥

పమగపమగరిని । సగరిసానినినిసనిసగా । రిగగమపదపామగగమపగమాగరిని । సగరిగామపద । దపమపామగగ ॥
......... । సరసజేరి సమరతుల మేటి యుపరతుల చేసి నగగరిమమీరగను । ఘనత జేయుచును । తలిరుబోణి భళ

మానిసమగరిసాగమపదపసనీ । సమగరిగరిసాగరిసరిసనినీసపద । పసాసనిదపద । పమాదపమగమ । పగాపమగరిని ॥

మ నినివిన వే సారసనయన । శబానుపర సుగుణసామజగమనవిశాలజఘ । నసా లెపరుధర । సునీసరిగ లెవడు గారపముగల ।

; ; ; ; మగమ ; గమపా, ద । పమగరిసా । నినిసనినగరిసగరిససని । నీ, స నిసగరి । గా, మ గమపద ॥
మా రు । ని.. బా ణ । ము లు పగ

పా ; ; । గమదపమగమపగరి సనీస । నిసగరిసా ; ; నిసనిగరిమగరిసని । సగారీ, గమప । దపామ, గరిస । నీ, సగరిగ ॥
సా టియనిమదిచలముగొని సరోజ । శరములపా లెపఘనపచములదర వరాళి గములు విరాళింతలగ । నీ సుగొనునల ॥

పా, దపమ గమాపామగరిగా, మాప । గరిసా, నిసగరిగా, మగరిగమపా । దప,దమా, । మా, పమపగా । గా;పమగరిని ॥
మపదపమగమా, దపమగరిగా, మపమ । గరిసా । నిసనిగరిగా మగరిగమపా । సనిదపదమా । మదపమ గరిసా । సపానీదాప ॥
మా ; మగమదప గాపమగా మగరిగరి । సా ; సనీసగరి నిసగగమగా సద । పామగా, రీస । నిసగారిగగ । మా, పాసనిద ॥
మా మగదనల సోమునికాకలకదరి । సా మిదలచి నిరతమును సేవిరహ వే నన న్వేస । రింపనీతరిని యీ లాగునని ॥
నిసపమగరిస నీసమగరి నిసగగమ సమా । గమ. గపామగదపా గమదపమాగరిసని । సగరి గా, మ । పమగా గరిస ॥
నెలతల గములు నీటులనలరి గొంటిపగ సదా. మదాళులగను ల్కానికరి మోయగను యీసము గా మదిని తాదలచి

పా, సనిని సగారిగగమా, దపమగప ॥ సగరిసా । సనిసపా, సనిదమా, ప । గరిసా, సాని । దపమా, గరిస ॥
పాహసమునమీరి ఘనకో సమునకుతా లిపికసె । నలసుతా దలచి మాన । కనుసామోదమున మాయగొని
నీ, సగరిగగమా ; ; గమపా, ద । పమగరిసా, నినిస నిసగరిస సరిసనని । నీ, స_నిసగరి । గాను గమపా ॥
ఈ సమయమునమా . . . ర . . . . . . ని . . . . . . . . బా . . . . . . ణ ము . . .
పా, దపమగగ_మదపమగరి_గమప గపమ । గరినిస గరిస సగరిసరిసా, నినీసని । గమగరి_గా, మ । గమపా । దపమ॥
. వే . . . . మా. . . . . . . . రు. . । . . . . . నె. . . . జా . . . . శక . । . . . . . తే । . . . ను . . ॥

మగగామా ; పమపసనిదపా నిదపా । దసమాదపమగరిగసా ; గమపా, స । నినిసా ; నిస । గరిసరి సనినీ ॥
. . . . . మా. . . . . . . రి . . । మి . . తో . . . . . . . . . । . . . నే. । . . . . . . . లి ॥

సా ; సా ; పమపసానిస _ మాగమగ । రిగరిసా పగరి సరిసనినీ, . ; । సా ; ; ; సని । దపాద పమాగ ॥
న . ను. . . ణ. . తం . . . . . . తు. డై. . . . (శ్రీ వర దరా . . . ॥
మమగ పమగరిని ॥

## తానవర్ణము

### తోడిరాగము _ ఆదితాళము

ప. దపమపద నినిదదప మమాగరిస । మగమపదపమద । పసనిరిసా, స ॥
ద యా . . ని . . . . ధే . . . . । హా . . . . మ . . . . . . . వ స

పదప పా, దనిదప మాగరి సగరి । గమపదప మామ । , గరి గమసా, ॥
దా . . శ్యా . . మ . కృ . . ష్ణ . . । . . . . . వ్యూ .   జి . తే . .

అ. పాదప. సనిదపస. గరిగ. మాగరి । స _ నిదదప _ రిస । రి . సనీదాపా ॥
భ . . యా . . . . . .   స . . । .   హా . . . . . .   . . రి . జి .

మపదాపా_పాదమా, గరిస_ సా ।, నిదప _ మాగరి । సగరి గమపదప ॥
శ్రీ . . .   రా . . . . .   జ రా ।   . . . . జే . . । శ్యా . . రి . . . . ॥

దాపమగరిస   పమగరి.   సరిగ   । మపదమప. గమరి । గమపద _ నీదప ॥
సానిదదపస. గరిగ. మమాగరిస । నినీదప. మమాగరిస _ గరిగమప ॥

చ. పాదాపా   మగమరి   గాసా ।   పా;;; రిసనిదప _ మగమ ॥
వ ర మ   పా. . .   . వ   ని   భ. . . వా. . . ని

పాదప దనీద ు దపా; మగమరిగమ । పా;;; । రిసనిదప _ మగమ ॥
వ . . ర . . . . మ   పా. . . వ . । ని   భ. . . వా. . ని

మపామ పదాప నినిదదపా ; మగమా । పా;;;
వ . . ర . . మ. . . .   పావ.ని । ని

పా ;; మా ;;   గారీ పా ;   గారి ; గామా ।
పాదప _ మపదప _ నీదపమదమా । గరిస పానిదపపా _ మగమరిగమ ॥

గా ; ; మపదప _ సానిదదప _ సా ; ; గరి _ సనిదప _ మగమరి ।
గమగ _ మపమ _ పదప _ మపద _ నీదప । మాగరి _ సాగరి _ గామగ _
మాపమ ॥

సా ; ; ; దపసనిరిసగరి । గా; ; మా । గరిస _ సనిదప ।

పదపసనిదప _ రిస నిదప _ గరిస । నిదప _ దమాగరి _ సాగరిగమపద॥

పా ; ; దమప గమరి _ సాగరి । గా; మాదప । మాదప _ మాగరి॥

పా; ; గరిమగపమ దపసని _ రిస _ గరిమ గరిస _ నిదపమాగమ ॥

తోడిరాగము _ ౮-వ మేళకర్తరాగము _ ఆదితాళము (తిస్రగతి)

ప. కరుణానిధి ఇలలో నీవనుచును
కన్నతల్లి వేడుకొంటిని నీ శరణంటిని ॥ కరు

అ. అరుణాంబుదనిభ శరణాంబుధి సునమ్ముని
శరణాగ తేష్టదాయకి శ్రీ బృహన్నాయకి ॥ కరు

చ. గానవినోదిని నీ మహిమాతిశయంబుల
నెంతటివాడను తరమా బ్రోవ తామస
మిటు జేసితే యరనిమిషమైన తాళజాలసమ్మా
నేడు నీబాలుడను గాన ॥ కరు

పామరపావని అంబ పావనమూర్తివి
నీవుగదా నీదు పాదమె గతియని నమ్మితి
దేవి కోమల మృదుభాషిణి
ఘన సదృశ వేణి
శ్యామకృష్ణ సోదరి గోకర్ణేశ్వరుని రాణి ॥ కరు

తోడిరాగము _ ౮-వ మేళకర్తరాగము _ త్రిపుటతాళము

ప. నిన్నె నమ్మినాను సదా నా
విన్నపంబువిని నన్ను బ్రోవుము ॥ నిన్నె

అ. కన్నతల్లిగదా బిడ్డయని
కనికర మెంతైన లేదా
పన్నగధరుని రాణి శుకపాణి కామాక్షి కల్యాణి ॥నిన్నె

చ. శ్యామకృష్ణ సహోదరి భక్త కామితార్థ ఫలదాయకి
కామాక్షి
కంజదళాయతాక్షి కారుణ్యమూర్తి గాదా నీవే సంపద॥
॥ నిన్నె

స్వరము: నీమహిమ విని మదిలో నీవేగతియనుచును కోరితి,
కమలభవదనుజరిపు నుతపదకమలయుగ సమయమిదే
బ్రోవుము ॥ నిన్నె

ధన్యాసిరాగము - 8_వ మేళకర్తలో జన్యము - త్రిపుటతాళము

ఆ: స గ మ ప ని స

అ: స ని ధ ప మ గ రి స

ప. మీనలోచని బ్రోవ యోచనా
దీనజనావనా అంబ ॥ మీన

అ. గానవినోదిని అంబ నీ సమానము జ
గాన గాననమ్మ అంబ ॥ మీన

చ. కన్నతల్లిగదా నా విన్నపము వినవమ్మ
పన్నగ భూషణునికి రాణి నిను వినా
ఇలలో దాత లెవరున్నారమ్మ
బంగారు బొమ్మ అంబ ॥ మీన

పున్నాగరావళిరాగము - 8-వ మేళకర్తలో జన్యము - ఆదితాళము

ఆ: ని స రి గ మ ప ధ ని

అ: ని ధ ప మ గ రి స ని

ప. కనకశైల విహారిణి అంబ శ్రీ
కామకోటి బాలే సుశీలే ॥ కన

అ. వనజభవ హరి నుతే దేవి తు
హినగిరిజే లలితే సతతం
వినతం మాం పరిపాలయ శంకర
వనితే సతి మహా త్రిపుర సుందరి ॥ కన

చ. చండ భండ ఖండన పండితేక్షు
ఖండ కోదండమండిత పాణే
పుండరీక నయనార్చిత పద
పురవాసిని శివే హారవిలాసిని ॥ కన

కంబుకంఠి కంజసదృశవదనే
కరిరాజ గమనే మణిసదనే
శంబర విదారి తోషిణి
శివ శంకరి సదా మధురభాషిణి ॥ కన

శ్యామలాంబికే భవాబ్ధితరణే
శ్యామకృష్ణ పరిపాలిత జనని
కామితార్థ ఫలదాయకి
కామాక్షి సకలలోక సాక్షి ॥ కన

పున్నాగవరాళిరాగము - ఆదితాళము

ప. బ్రోవ సమయము నీవేగతి విను
దేవరాజనుత పరదేవతా ॥ బ్రోవ

అ. భావజారిరాణి భక్తపాలిని బృహదంబ నను ॥ బ్రోవ
చ. అంబుజదళనయన విధుబింబనిభానన గజగమన
బింబఫలాధరి కుందరదన అంబికే పరాకుసేయ తగునా ॥
బ్రోవ

కల్గడరాగము - 13వ మేళకర్తలో జన్యము - రూపకతాళము

ఆ: స రి గ ప ధ ని స

అ: స ని ధ ప గ రి స

ప. పార్వతి నిను నే నెఱనమ్మితి శుక
పాణి బ్రోవు పరాకిక నేలే సుశీలే ॥ పార్వ
అ. గీర్వాణవందితపద సారససంగీతలోలే
సుగుణజాలే జాలమేలే కామాక్షి ॥ పార్వ
చ. భండ దైత్యఖండనాఖండల వినుతా బ్ర
హ్మాండకోటి తేజ నీరజాక్షి నిఖిలసాక్షి ॥ పార్వ
ఇందువదన కుందరదన
సింధురగమన మక
రందవాణి నీలమేఘ వేణి గీర్వాణి ॥ పార్వ
శ్యామకృష్ణసోదరి శివ శంకరి గౌరి గుణధామ
కామవీరవాసిని శాంభవి మృడానీ ॥ పార్వ

ఆహిరిరాగము - 14వ మేళకర్తలో జన్యము - ఆదితాళము (2 కళలు)

ఆ: స రి స గ మ ప ద ని స

అ: స ని ధా ప మా గ రి స

ప. మాయమ్మ యని నే బిలచితే
మాటలాడరాదా అంబ ॥ మా

అ. న్యాయమా మీనాక్షీ నీకిది
నినువినా వేరు దిక్కెవరున్నారు ॥ న్యా

చ. సరసిజభవ హరిహరనుత సులలిత
నీ పదపంకజములు
స్థిరమని నమ్మితి నమ్మితి నమ్మితిని
కరుణజూడవె కాత్యాయని కాళికా భవాని
పరమేశ్వరి సుందరేశ్వరుని రాణి
బాలాంబా మధురవాణి ॥ న్యా

మాయామాళవగౌళరాగము-15-వ మేళకర్తలోజన్యము-త్రిపుటతాళము

ప. నీలాయతాక్షీ నీవె జగత్సాక్షి ॥ నీ

అ. ఫాలాక్షుని రాణి పాలితాశ్రితశ్రేణి ॥ నీ

చ. దీనరక్షకి అభయదాన మీయవే సామ
గానలోలె అభిమానముతోను బ్రోవుము ॥ నీ

గౌళిపంతురాగము - 15-వ మేళకర్తలో జన్యము - ఆదితాళము

ఆ: స రి మ ప ని స
అ: స ని ధ ప మ ధ మ గ రి స

ప. తరుణం ఈదమ్మా ఎన్నై రక్షిక్క ॥ త

అ. కరుణానిధి యెన్ఱాయుమ్ కామాక్షి రక్షిక్క ॥ త

చ. అనుదినముం ఎందన్ వాక్కాల్ ఉన్నామం
అదువల్లాల్ మట్రొన్ఱుం ఇల్లై ఎన్మనం
మనక్కవలై తీర్క్కముడిదైవం ఉన్నై పార్క్క
ఎవరుండో ఉనక్కెదిర్క్క ఇరంగి ఉన్ కణ్ పార్క్క ॥ త

ఆదిశక్తి ఎన్ఱు పేరెడుత్తాయే
అఖిలముం పడైత్తు అవతరిత్తాయే
చాతకం పోల్ ఉన్నై శరణం ఎన్ఱేన్ ఎన్నై
ఆదరిక్క ఉన్నైయల్లాల్ యారుం శొల్ అన్నై ॥ ఆ

కామిత ఫలత్తై కొడుక్కుం తరుణాయె
కణ్ పార్త్తు రక్షిప్పదెప్పొదుం నీయె
సోమశేఖరర్ నాది సుందరి కౌమారి
శ్యామకృష్ణ సోదరి శైలరాజ కుమారి ॥ ఆ

భరజురాగము - 15-వ మేళకర్తలో జన్యము - మిశ్రలఘుతాళము

ఆ: స గా మ ప ధ ని స

అ: స ని ధ ప మ గ రి స

ప. త్రిలోకమాతా నన్ను బ్రోవు కరుణను
దినదినమికను బ్రోవుము అంబ ॥ త్రి

అ. విలోకింపుము సదయ నన్ను చల్లని
వీక్షించి క్షణమున కామాక్షి ॥ త్రి

చ. నిన్ను నమ్మియుండగ శ్రమపడవలెనా
నే నెందు గాన దిక్కు నిన్ను వినా
ఘనముగా కోరికల కోరి కోరి యేమి
కానక ఖిన్నుడైతి ధన్యుసేయ ॥ త్రి

జపము లెఱుగనే తపము లెఱుగనే
చపలచిత్తుడను సతతము కృపకు
పాత్రుడనుచు వేడెదను నిను
కీర్తించియెట్లైన నీ బిడ్డయని ॥ త్రి

మరువక నిన్నే మది తలచగను
మన్నించి వెలువరు మనరాదా
శరణనే సుజనులపాలి కల్ప వ
ల్లీ శంకరీ శ్యామకృష్ణ సోదరీ ॥ శ్రీ

సావేరిరాగము - 15-వ మేళకర్తలో జన్యము - ఆదితాళము (2 కళలు)

ఆ: స రి మ ప ధ స

అ: స ని ధ ప మ గ రి స

ప. జనని నతజన పరిపాలిని పాహిమాం భవాని ॥ జ

అ. దనుజ వైరినుతే సకలజన పరి । తాప పాపహారిణి
జయశాలిని ॥ జ

చ. సతత వినతసుత గణపతి సేనాని
రాజరాజేశ్వరి విశాల తరుణి । అఖిలజన పావని
సతినుత చరితే సదా మధుర। భాషావిగళ దమృతరసధ్వని
సుతనుత వసుపద వికసిత ఇహామమ
గాత్ర మతిమాత్ర పూజని సుజని ॥ జ

సావేరిరాగము - 15-వ మేళకర్తలో జన్యము - ఆదితాళము

ఆ: స రి మ ప ధ స

అ: స ని ధ ప మ గ రి స

ప. దురుసుగా కృపజూచి సంతత
మరోగ దృఢశరీరముగ సల్పు నను ॥ దు

అ. పరమపావని కృపావని వినుత
పదసరోజ ప్రణతార్తిహరురాణి
పరాకు ధర్మసంవర్ధని బహు
పరాకమలగుణా త్రిపురసుందరి ॥ దు

చ. నీ సన్నిధిని జేరి కొలిచిన
నిన్నెపుడు దలచెదు సుజన
దాసజన భాగ్య మెటు తెలుపుదునే
ఓ సకలలోక జననీ వినుమ
ఓంకారినియతి యెటులనో
నీ సాటెవ రీ జగంబులను నే
నిరతము నిను గొలిచితి ॥ దు

ఏమో కలకచెంది మనమున
నే నెచట గతిగానకను
నీ మహిమలెల్ల చెవులెనయ విని
ఈ మనసులోని వెత దీర్చుట
కీవేళ బహు నిపుణవని
కామాక్షీ నీవు పేర తను
కాదని తలచి కొలిచితిని ॥ దు

ధారాధర వినీల కచలసితా
సరస కవితా నిచితా
సార ఘనసార సితదరహాసిత
వారిరుహావారి వదనోచిత
వాగీశవినుత భృతనత
నారాయణి శ్యామకృష్ణనుత నా
మనవిని విను గిరిసుత ॥ దు

Acc No. 21326
783.02945
S4A
U200

స్వరసాహిత్యము : సరోజనయన నతజన పాలినివని
వేదములు మొఱలిడగా
నితరులెవరు మనవి విని కృపసలుపు పరాకు సలుపరాదిక
నీవిపుడు ॥ దు

సావేరిరాగము 15_వ మేళకర్తలో జన్యము రూపకతాళము

ఆ: స రి మ ప ధ స

అ: స ని ధ ప మ గ రి స

ప. శంకరి శంకురు చంద్రముఖి
అఖిలాండేశ్వరి
శాంభవి సరసిజభవ వందితే గౌరి ॥ శం

అ. సంకటహారిణి – రిపువిదారిణి కల్యాణి
సదానత ఫలదాయకి – హారనాయకి జగజ్జనని ॥ శం

చ. జంబూపతి విలాసిని
జగద వనోల్లాసిని
కంబుకంధరే భవాని
కపాల ధారిణి శూలిని ॥ శం

అంగజరిపు తోషిణి
అఖిలభువన పోషిణి
మంగళప్రదే మృడానీ
మరాళిసన్నిభ గామిని ॥ శం

శ్యామకృష్ణ సోదరి
శ్యామళే శాతోదరి
సామగాన లోలే బాలే
సదార్తిభంజన శీలే ॥ శం

లలితరాగము 17_వ మేళకర్తలో జన్యము చాపుతాళము

ఆ: స రి గ మ ధ ని స

అ: స ని ధ మ గ రి స

ప. నన్ను బ్రోవు లలితా వేగమే
చాల నిన్ను నెఱనమ్మి యున్నవాడ గద
భక్తకల్పకలతా ॥ న

అ. నినువినా యెవరున్నారు గతి జనని
అతి వేగవచ్చి ॥ న

చ. పరాకుచేయుక నే వచ్చి కృపసలుపరాదా
మొఱవినరాదా
పరాశక్తి గీర్వాణవందిత పాద
నీ భక్తుడనమ్మ సంతతమును ॥ న

సరోజభవ కమలనాభ
శంకర సురేంద్ర వినుత చరితా
పురాణి వాణి యింద్రాణి వందిత
భోగిభూషణుని రాణి ॥ న

మదాంధులై యున్న దురాత్మ జనములను
దాతలని పొగడి సదా నేనిట్ల చుట్టి తిరిగితి
చంచలంబన్నియు దీర్చి వరమొసంగి ॥ న

సుమేరుమధ్య నిలయ శ్యామకృష్ణుని సోదరి కౌమారి
ఉమా మీనాక్షమ్మ శంకరి
ఓ మహారాజ్ఞి రక్షింప సమయమిది ॥ న

భైరవిరాగము - 20-వ మేళకర్తలో జన్యము - ఖండజంపతాళము

ప. సరియెవ్వరమ్మ అంబ నీ
దయజూడవమ్మ శ్రీకామాక్షి నీ ॥ స

అ. పరమ పావని భవాని దేవి
పరాశక్తి నీవని నమ్మినాను

స్వర సాహిత్యము: సారసదళనయన హరిహరసురనుత లలితా
నిన్ను సతతము శరణము కోరితిని కమల పాదయుగము
నమ్మితి సుందరి శంకరి ఈ జగములో ॥ స

చ. మాధవ సోదరి గౌరి మహాభైరవి శాంభవి
శ్యామకృష్ణ పరిపాలిని దేవి, శ్యామగిరి సుపుత్రి ॥ స

మాంజిరాగము - 20-వ మేళకర్తలో జన్యము - చాపుతాళము

ఆ: స రి గ మ ప ధ ని స
అ: స ని ద ప మ గ రి స

ప. బ్రోవవమ్మ తామసమేలే
దేవి తాళలేనే బిరాన ॥ బ్రో

అ. నీ వనాదరణ జేసితే యంబ
నిర్వహింప వశమా కామాక్షి ॥ బ్రో

చ. దీనరక్షకి నీవేయని
దివ్యమైన నీ నామమే
ధ్యానము చేతే మంత్ర జప
తపము లెరుగనే బిరాన ॥ బ్రో

జాలమేల వినోదమా శివ
శంకరీ నీ సమానమా
శూలిని నీవే భక్త పరి
పాలిని గదా బిరాన ॥ బ్రో

శ్యామకృష్ణ సోదరి శుక
శ్యామల త్రిపురసుందరి
ఈ మహిలో నీ సమాన దైవ
మెందుగాననే కామాక్షి ॥ బ్రో

శ్రీ రాగము   22వ మేళకర్తలో జన్యము   ఆదితాళము

ఆ: స రి మ ప ని స
అ: స ని ప ధ ని ప మ రి గ రి స

ప. కరుణజూడు నిన్ను నమ్మినవాడు గదా
ఇంత పరాకేలనమ్మా ॥ క

అ. సరసిజాసన మాధవ శంభు నత
చరణా భృహన్నాయకి వేగమే ॥ క

చ. దీనజనావనమూర్తివి నీవని
నేను నిన్ను నెఱ నమ్మితిని
గానవినోదిని ఘనసభ శివే
కామితఫలదా సమయమిదే ॥ క

నీ మహిమాతిశయంబుల నెంతని
నే జెప్పుదునో లలితా
హేమపాంగి హిమగిరిపుత్రి
మహేశ్వరి గిరీశరమణి నీ ॥ క

శ్యామకృష్ణ పరిపాలిని శూలిని
సామజగమన సుందరి దయ
తామసంబిటుల సేయక నా
పరితాపములను పరిహరించి ॥ క

ఆనందభైరవి రాగము 20-వ మేళకర్తలో జన్యము ఆదితాళము (2 కళలు)

ఆ: స గ రి గ మ ప ధ ప స

అ: స ని ధ ప మ గ రి స

ప. ఓ జగదంబ నన్ను నీవు జవమున బ్రోవు ॥ ఓ

అ. ఈ జగతి గతి నీవై జనులకు మతి
తేజమున రాజవినుతయౌ
రాజముఖి సరోజనయన సుగుణా
రాజిరాజిత కామాక్షి ॥ ఓ

స్వరసాహిత్యము : వర సితగిరినిలయుని ప్రియప్రణయిని
పరాశక్తి మనవిని వినుమా
మరియాద తెలుగని దుష్ప్రభుల
కోరి వినుతింపను వరంబొసగి ॥ ఓ

చ. కన్నతల్లి నాదు చింత యింత
కన్నడ సలుపగ తగునా
నిన్ను నే నమ్మియున్నవాడగద
నన్నొకని బ్రోచుట కరుదా
అన్ని భువనంబుల గాచేవు ప్ర
సన్నమూర్తి అన్నపూర్ణ వరదా
విన్నపంబు విన్నవింతు సన్నిధి వి
పన్నభయవిమోచన ధౌరేయ ॥ ఓ

జాలమేల శైలబాల తాళ
జాలను జనని నిన్ను వినా
పాలనార్థముగ వేరెదైవముల
లోలమతినై నమ్మితినా

నీలనుత శీలము నే నెచ్చటనైనా
గాన గానలోలహృదయా
నీలకంఠరాణి నిన్ను నమ్మితిని
నిజంబుగ బలికేది దయజేసి ॥ ఓ

చంచలాత్ము డేనేమి పూర్వ
సంచితముల సలిపితినో
కంచికామాక్షి సదా నిన్ను పాద
గాంచితిని శరణు శరణు నీ
వించుక దృగంచల గతి నా దెస
నుంచవమ్మ శ్యామకృష్ణ వినుతా
మంచికీర్తి మించినట్టి జననివి మ
దించి మదపరాధముల సహించి ॥ ఓ

ఆనందభైరవి రాగము 20_వ మేళకర్తలో జన్యము రూపకతాళము

ఆ: స గ రి గ మ ప ధ ప స

అ: స ని ద ప మ గ రి స

ప. పాహి శ్రీ గిరిరాజసుతే కరుణాకలితే
పదసరోజ మనసా భావితే అంబ ॥ పా

అ. దేహిమతేః పరమమగళం దేవే
అంబ పశ్యామపతి సతి సుదతి ।
తేజసాతులిత శ్యామకృష్ణ లలితే సులలితే ॥

స మ గ గ రి స _ ని స గ గ మా
ప ద మ ప గ మ ప మ గ రి స ని
నీ స ని ప స గా మ గ మ ప
పా ద మ ప గ మా గ రి స ని

స మ గా రి స గ మ ప మ పా
స ని ధ మ గ రి గా గ రి సా
ని ని సా ని ద ప ద ప మ ప మ
గ గ మా గ రి ప మ గ రి స ని ॥ పా

చ. దేవి పురాణి నిగమ వినుతే
శ్రీగిరి హిమావసతుతే
మానవతే అనుదినమజితే
యమధి జితేంద్ర వినుతే
దేవా విరత కృతనుతే
కామకోటి పీఠగతే
దీనజనని జగతే
భువి పరదేవతే సుచరితే ॥ పా

నీపవన వర నివసనే
స్వామి జగదవనే
త్రిజననే కనకవసనే
ఝషవిశాల నయనే
గోపాయిత సుకవి జనే
పాపతాపఖండన చణకుంతల విజిత ఘనే
ఘనజఘనే కళావతి ఘనే । పా

కామిత దాత్రి కమలముఖి
కామాక్ష్యఖిల సాక్షి కామరతి
కామితశుభ వరదే ధృత సుగంధ వళదే
శ్యామేఽద్యభవ మమ ముదే
శ్యామకృష్ణ సద్వరదే
శ్యామల రుచితరదే
విధృతగదే సదైవ వరదే । పా

ఆనందభైరవి రాగము   20-వ మేళకర్తజన్యము   చాపుతాళము

ఆ: స గ రి గ మ ప ధ ప స

అ: స ని ధ ప మ గ రి స

ప. మరి వేరెగతి యెవరమ్మ మహిలో బ్రోచుటకు ॥ మరి

అ. శరణాగత రక్షకి నీవే యని
సదా నమ్మితి నమ్మితి మీనాక్షి ॥

చ. మధురాపుర నిలయే వాణీ రమా సేవిత పదకమల
మధుకైటభ భంజని కాత్యాయని మరాళగమన
నిగమాంత వాసిని ॥ మ

వరమిచ్చి తీవరమే బ్రోవు శివ
అంబ యిది నీకు బరువా
నెఱదాతవు నీవుగదా శంకరి
సరోజభవాది సురేంద్రపూజిత ॥ మ

శుకశ్యామల ఘనశ్యామకృష్ణుని సోదరి కౌమారి
అకళంక కళాధరి బింబాధరి
అపార కృపానిధి నీవే రక్షింప ॥ మ

స్వరసాహిత్యము : పాదయుగము మదిలో దలచి కోరితి
వినుము మదగజగమన పదులను తలపకనే
వరమొసగు సతతము నిను మది మఱవక నే
మదనరిపుసతి నిను హృదయములో
గతియని దలచి స్తుతిసలిపితే
ముదముతో ఫలమొసగుటకు ధరలో
నతావన కుతూహల నీవె గాక ॥ మ

ఆనందభైరవి రాగము     20_వ మేళకర్తలో జన్యము     చాపుతాళము

ఆ : స గ రి గ మ ప ధ ప స

అ : స ని ద ప మ గ రి స

ప. హిమాచల తనయ బ్రోచుటకి
ది మంచిసమయము రావే యంబ ॥ హి

అ. కుమారజనని సమానమెవరిల
ను మానవతి శ్రీ బృహన్నాయకి ॥ హి

చ. సరోజముఖి బిడాన నీవు
వరాలొసగుమని నిన్ను వేడితి
పురారి హరి సురేంద్రనుత
పురాణి పరాఙ్ముఖమేలనే తల్లి ॥ హి

ఉమా హంసగమా రామ
సమా బ్రోవ దిక్కెవరు ఇక్కముగ
ను మాయిపు దక్షిణాసము పు
రమా చిలుమా వినుమా దయతోను ॥ హి

సదానత వరదాయకి ని
జదాసుడను శ్యామకృష్ణ సోదరి
గదా మొఱవినవా దురిత
విదారిణి శ్రీ బృహన్నాయకి ॥ హి

ముఖారి రాగము     22_వ మేళకర్తలో జన్యము     ఆదితాళము

ఆ : స రి మ ప ని ద స

అ : స ని ద ప మ గ రి స

ప. పాలింపవమ్మ పరమపావని భవాని ॥ పా

అ. శ్రీ లలితా గుణశీలమునను విని
చాల నసేవ జేయగోరి వచ్చితి ॥ పా

చ. నీ సమానమైన దైవము నేగన
నిఖిలలోక జనని మాయమ్మ
శ్రీస్వయంభునాథతరుణి మధుర వాణి
దాసుడుగాదా యెంతో భక్తి కేసేయుడ ॥ పా

మధ్యమావతి రాగము 22-వ మేళకర్తలో జన్యము ఆదితాళము

ఆ: స రి మ ప ని స
అ: స ని ప మ రి స

ప. పాలించు కామాక్షి పావని పాపశమని ॥ పాలించు

అ. చాలా బహువిధముగా నిన్ను
సదా వేడుకొన్న నాయందేల
ఈలాగు జేసేవు వెత బాపి యుంచి
వేవేగమే నన్ను ॥ పాలించు

చ. స్వాంతంబులోన నిన్నే తలచేటి జనులకెల్ల నే వేళ
సంతోషము లొసగేవని నీవు మనోరథఫలదాయిని
కాంతమగు పేరు పొందితివి కారుణ్యమూర్తివై జగము
కాపాడిన తల్లి కదా నేను నీదు బిడ్డను లాలించి ॥ పాలించు

ఈమూర్తి యింత తేజోమయమై
యిటువంటి కీర్తి నిస్ఫూర్తి యిట్లా నయగు
ఆమూర్తి త్రిలోకములు జూచిన నైనగలదా
ఏమి తొలినోము నోచితినో

నీపాదపద్మ దర్శనము
పేమారు లభించి కృతార్థుడనైతి
నామనవి యాలించి ॥ పాలించు

రాజాధిరాజ రాజన్మకుట తటమణి రాజి భ్రాజాల
నిజసన్నిధి దేవి సమస్త జనులకెల్ల వరదా
రాజముఖి శ్యామకృష్ణనుత
కాంచీపురీశ్వరి విశద
రాజీవదళాక్షి జగత్సాక్షి
ఓ ప్రసన్న పరాశక్తి ॥ పాలించు

స్వరసాహిత్యము : కనకగిరిసదన లలిత నిజభజన -
సంతతము చేయని జనుడగా
వినుము నిఖిలభువన జననీ యిపుడు మా దురితపీడ
తొలగించి ॥ పా

ఆభేరి రాగము 22-వ మేళకర్తలో జన్యము రూపక తాళము

ఆ: స గ మ ప ని స

అ: స ని ధ ప మ గ రి స

ప. నినువినా మఱి గలదా లోకములో
నిరంజని నిఖిలజనని మృడాని భవాని ॥ నిను

అ. పన్నగభూషణుని రాణి పార్వతి లలిత
పరాకు సేయరాదికను శ్రీబృహదంబ వినుమా ॥ నిను

చ. పామరుడనమ్మా దయచేసి వరమిమ్మా
పాపమెల్ల పరిహరించి బిరాన బ్రోచుటకు
సారములేని భవజలధి తగులుకొని
చాల వేసారితి నావిచారము దీర్చుటకు
నామదిలో నీవే గతియని నమ్మితి
శ్యామకృష్ణనుత భక్తపరిపాల నను బ్రోచుటకు ॥ నిను

కాంభోజి రాగము   28-వ మేళకర్తలో జన్యము   ఆదితాళము

ఆ: స రి గ మ ప ద స

అ: స ని ద ప మ గ రి స

ప. దేవి నీదు పదసారసములే
దిక్కు వేరేగతి యెవరమ్మా నా ॥ దే

అ. శ్రీ వెలసిన మధురాపురి నెలకొన్న
చిద్రూపిణి శ్రీమీనాక్షమ్మా ॥ దే

చ. అనాథరక్షకి యనుకొని బిరుదూని
కనాది గాదా యో
కనాయకి ధరలో కృపానిధి నీ
కన్న యెవరమ్మా మాయమ్మా యి
కన్నాకు భవలోలప్రతి నాపై
కటాక్షింప వే వేగము
చిన్న వెతలు నీవు దీర్చి నన్ను ర
క్షించుట కిది మంచిసమయమమ్మా ॥ దే

నాటకురంజి రాగము 28-వ మేళకర్తలో జన్యము ఆదితాళము (2 కళలు)

ఆ: స రి గ మ ధ ని స

అ: స ని ధ మ గ స

ప: మాయమ్మా నన్ను బ్రోవవమ్మా
మహామాయ ఉమా ॥ మా

అ. సత్యానంద సానంద నిత్యానంద ఆనంద ॥ మా

స్వ. మాధవాదివినుతే సరసిజాక్షి కంచి
కామాక్షి తామసముసేయక రమ్మా
మరకతాంగి మహాత్రిపురసుందరి
నిన్నే హృదయము పట్టుకొను ॥ మా

చ. శ్యామకృష్ణజనని కామసమేల రావే దేవి
శ్యామలే నీలోత్పలే హిమాచలసుతే సుఫలే శివే ॥ మా

కేదారగౌళ రాగము 28వ మేళకర్తలో జన్యము ఆదితాళము

ఆ: స రి మ ప ని స

అ: స ని ధ ప మ గ రి స

ప. పరాకేల నను పరిపాలింప మురారిసోదరి అంబ ॥ పరా

అ. నిరాదరణ సేయరాదంబ శివే
పరాశక్తి నా మొరాలకింప ॥ పరా

చ. ధరాద్యఖిలములకు రాణి హరి హరాదులు పొగడు
పరాత్పరి అంబ
దురంత మహిషాసురదమని అంబ
స్మరాధీనుడౌ శ్యామకృష్ణనుత ॥ పరా

## చిట్టస్వరం

రిరిమగరి - సనిదప - మగరి మరిపమనిప - సనిరిస ।
నిదపమగ - రి - పమగరి - సనిదప - ని సరిమ - ప - నిదప ।
మగరిమపమపా । మగరిపామగరి - నిదప - సానిదప ।
నిసరీ - సనిదప - మపనినిపా । పనిస - నిసరి - సరిగమ - రి
పమగరిస నిసరిసానిద పామగ రిమపనిస ॥ పరా

శంకరాభరణ రాగము 29వ మేళకర్తరాగము ఆదితాళము (2 కళలు)

ప. దేవి మీనవేత్రి ! బ్రోవ ! రావే దయసేయవే ॥ దే

అ. సేవించే వారికెల్లను - చింతామణివై యున్న ॥ దే

చ. బాల నీవే గతియని నిన్నే
చాల నమ్మిన నాపై పరా
కేల దయచేయు నీకిది
మేల ఇది వేళ
కాలారికి రాణి సద్గుణ
శీల కీరవాణి త్రిలోకజననీ
దేవీ మహేశ్వరి భవాని ॥ దే

శంకరాభరణ రాగము  29_వ మేళకర్తరాగము  ఆదితాళము

ప. సరోజదళనేత్రి హిమగిరిపుత్రి
నీపదాంబుజములే
సదా నమ్మినానమ్మా శుభమిమ్మా శ్రీ మీనాక్షమ్మ ॥ స

అ. పరాకు సేయక వరదాయకి నీవలె
దైవము లోకములో గలదా
పురాణి శుకపాణి మధురవాణి
సదాశివునికి రాణి ॥ స

చ. కోరి వచ్చిన వారికెల్లను
కోర్కెలొసగే బిరుదు గదా అతి
భారమా నన్ను బ్రోవ తల్లి
కృపాలవాల నే తాళజాలనే ॥ స

ఇందుముఖి కరుణించుమని
నిన్నెంతో వేడుకొంటిని నా
యందు జాగేల నమ్మా మరియాద
గాదు దయావతి నీవు ॥ స

సామగానవినోదిని గుణ
ధామ శ్యామకృష్ణ వినుత శుక
శ్యామలా దేవి నీవేగతి రతి
కామకామ్యద కావవే నన్ను ॥ స

జనరంజని రాగము 29_వ మేళకర్తలో జన్యము త్రిపుటతాళము

ఆ: స రి గ మ ప ధ ప ని స
అ: స ధ ప మ రి స

ప. నన్ను బ్రోవరాదా ఓ జగదంబ నీదయ జేయవే ॥ నన్ను
అ. కన్నతల్లి నా మొరలను వినరాదా ॥ నన్ను
చ. శ్యామకృష్ణసోదరి ఓంకారి
శాంభవి ఓ జనని నాదరూపిణి నళినీ ॥ నన్ను

వరాళి రాగము 39_వ మేళకర్తరాగము ఆదితాళము

ప. కరుణజూడవమ్మ వినవమ్మ శ్రితజన కల్పవల్లి మాతల్లి ॥ క
అ. మరకతాంగి పంచనదీశురాణి
మధురవాణి ధర్మసంవర్ధని ॥ క
చ. ఉదారముగను అవతారమెత్తి జగమును
సుధాకరునివలె రంజింప జేయు నీ
పదాంబుజము నమ్మి సదా భజించు
శ్యామకృష్ణుడు చేసిన భాగ్యమే ॥ క

వరాళి రాగము చాపుతాళము

ప. కామాక్షి బంగారు కామాక్షి
నన్ను బ్రోవవే ॥ కా
అ. కామసమేలే రావే సామగానలోలే సుశీలే ॥ కా

స్వరసాహిత్యము : నామనవి వినుదేవి నీవే గతియని నమ్మినాను
మాయమ్మ వేగమే కరుణజూడవమ్మ బంగారుబొమ్మ ॥ కా

చ. శ్యామకృష్ణ పరిపాలిని (అంబ) శుక
శ్యామళే శివశంకరి శూలిని సదాశివునికి రాణి వి
శాలతరుణి శాశ్వతరూపిణి ॥ కా

పూరికల్యాణి రాగము 53-వ మేళకర్తలో జన్యము చాపుతాళము

ఆ: స రి గ మ ప ధ ప స

అ: స ని ద ప మ గ రి స

ప. నిన్ను వినాగా మఱి దిక్కెవరున్నారు
నిఖిలలోకజనని నన్ను బ్రోచుటకు ॥ నిన్ను

అ. పన్నగభూషణుడైన కాంచి ఏకామ్ర
పతి మనోహారిణి శ్రీ కామాక్షి ॥ నిన్ను

చ. పరమలోభులను పొగడి పొగడి యతి
పామరుడై తిరిగి తిరిగి వేసారి
స్థిరము లేక అతిచపలుడైతి నా
చింతదీర్చి వేగమే బ్రోచుటకు ॥ నిన్ను

ఇలను నీవలెనే గలద నీమహిమ
ఎంతని యోచింప యెవరి తరమమ్మ
పలుకవశమా ఆదిశేషునికైనను
పతితపావని నన్ను బ్రోచుటకు ॥ నిన్ను

తామసంబిటుల సేయరాదిక నను
తల్లి నా మొఱవినరాదా దయలేదా
కామితార్థ ఫలదాయకి లలిత
శ్యామకృష్ణసోదరి కౌమారి ॥ నిన్ను

చింతామణి రాగము 56_వ మేళకర్తలో జన్యము ఆదితాళము

ఆ: స రి ప మ ప ధ ని స

అ: స ప ధ ప మ గ రి స

ప. దేవి బ్రోవ సమయమిదే
అతివేగమే వచ్చి ॥ దేవి

అ. నా వెతలు దీర్చి కరుణించవే
శంకరి కామాక్షి ॥ దేవి

చ. లోకజనని నాపై దయ లేదా
నీదాసుడ గాదా
శ్రీకాంచివిహారిణీ కల్యాణి
ఏకామ్రేశ్వరుని ప్రియభామవై యున్న నీ
కేమమ్మ భారమా వినుమా తల్లి ॥ దేవి
రేపు మాపని జెప్పితే నేవినను ఇక తాళను నేను
ఈ ప్రొద్దు దయసేయవే కృప జూడవే
నీపదాబ్జములే మదిలో సదా యెంచి నీ
ప్రాపె కోరి యున్నానమ్మ మోదముతో నన్ను ॥ దేవి
శ్యామకృష్ణుని సోదరి కౌమారి బింబాధరి గౌరి
హేమశాంగి లలితే పరదేవతా
కామాక్షి నిను వినా భూమిలో ప్రేమతో
కాపాడే వారెవ రున్నారమ్మ నన్ను ॥ దేవి

కల్యాణి రాగము 65_వ మేళకర్తరాగము మిశ్రచాపుతాళము

ప. తల్లి నిన్ను నెఱనమ్మినాను వినవె ॥ త

అ. ఎల్ల లోకముల కాధారమై యున్న నా ॥ త

చ. ఆదిశక్తి నీవు పరాకు సేయక
ఆదరించుట కిది మంచి సమయము
గాదా సరోజభవాచ్యుత శంభునుత
పాద నీదు దాసానుదాసుడౌ నా ॥ త

దేవి నీదు సరిసమాన మెవరని
దేవరాజ మునులు నిన్ను పొగడగ
నా వెత దీర్చి బిరాన వరాలొసగి
నన్ను బ్రోవ నీ జాలమేలనే ॥ త

శ్యామకృష్ణ పరిపాలిని జనని
కామితార్థప్రద కంజలోచని
కౌమారి రాణి పురాణి పరాశక్తి
కామకోటి పీఠాధివాసిని ॥ త

కల్యాణి రాగము 65_వ మేళకర్తరాగము రూపకతాళము

ప. బిరాన వరాలిచ్చి బ్రోవుము నిను నెఱనమ్మితి ॥ బి

అ. పురారి మనోహారిణి శ్రీ కామాక్షి ॥ బి

చ. తామసంబు సేయక నీవు । కరుణానిధి గాదా
పరాఙ్ముఖ మిక నేల విను । సరోజాక్షి ॥ బి

కామితార్థ దాయకి దేవి । సతతకల్పలతికా
పురాణి మధురవాణి శివునిరాణి గద ॥ బి

శ్యామకృష్ణసోదరి గౌరీ పరమేశ్వరి గిరిజా
అనాథ రక్షణంబు సల్పి దేవి నను ॥ బి

కల్యాణి రాగము  65-వ మేళకర్తరాగము  రూపకతాళము

ప. హిమాద్రిసుతే పాహి మాం వరదే పరదేవతే ॥ హి

అ. సుమేరుమధ్యవాసిని శ్రీ కామాక్షి ॥ హి

చ. శ్యామకృష్ణసోదరి గౌరి పరమేశ్వరి గిరిజే
అళినీలవేణి కీరవాణి శ్రీలలితే ॥ హి

కల్యాణి రాగము  అటతాళము

ప. శంకరి శంకరి కరుణాకరి రాజరాజేశ్వరి
సుందరి పరాత్పరి గౌరి అంబ ॥ శం

అ. పంకజదళనేత్రి గిరిరాజకుమారి
పరమపావని భవాని సదాశివకుటుంబిని ॥ శం

చ. శ్యామకృష్ణసోదరి శిశుం మాం పరిపాలయ శంకరి
కరిముఖ కుమార జనని - కాత్యాయని కల్యాణి
సర్వచిత్త బోధిని - తత్వజ్ఞాన రూపిణి
సర్వలోకాయ దిశ మంగళం శుభమంగళం ॥ శం

సమాప్తము

# శ్రీ శ్యామశాస్త్రి కృతుల
## రాగలక్షణములు

1. తోడి : ఇది యుత్తర దేశపు రాగమైనను సంపూర్ణముగ కర్ణాటక రూపము దాల్చినది. మిగుల రక్తిరాగములలో నొకటి. దీనిలో పంచమవర్జప్రయోగములు చాల గలవు. ఇవియే యీ రాగమునకు శోభగల్గించుచున్నవి. ఇది సర్వస్వరగమక రక్తిరాగము. 'ద ని స ద'- 'ని స ద' అనునవి విశేష ప్రయోగములు.

2. ధన్యాసి : ఇది 8-వ మేళకర్తయగు హనుమత్తోడి జన్యము. ఇది కరుణరస ప్రధానమైనది.

3. పున్నాగవరాళి : ఇది హనుమత్తోడిజన్యము. నిషాదాంత్యరాగము. 'గ రి గ' - 'రి గ మ ప ద ప' అను ప్రయోగములందు చతుశ్రుతి ధైవతము వచ్చును గనుక నిది భాషాంగరాగము. ఆరోహణమందు చతుశ్రుతిరిషభము, అవరోహణమునందు శుద్ధరిషభము ప్రయోగింపబడును.

4. కల్గడ : 13-వ మేళకర్తయగు గాయకప్రియ జన్యము. ఇందు శుద్ధధైవతము, శుద్ధనిషాదమును ప్రధానములు. ఇది మధ్యమ వర్జ్యమగు నుపాంగరాగము, ఈ యపూర్వ రాగమున శ్రీ త్యాగరాజస్వామి, శ్రీ శ్యామశాస్త్రియు నొక్కొక్క కీర్తనమును రచించిరి.

5. ఆహిరి : ఇది వివిధములగు నన్యస్వరములు గల దగుటచే 8-వ మేళకర్తజన్యమనియు 20-వ మేళకర్తజన్యమనియు భిన్నాభిప్రాయములు గలవు. కాని యిది 14-వ మేళమగు వకుళాభరణము జన్యమని చెప్పుట మిక్కిలి యుచితము. ఇది చాల ప్రాచీనరాగము. ఆది మేళములలో నొకటి. ఈ రాగచ్ఛాయలు విశేషానుభవముగల విద్వాంసుల వలన తెలియనగును.

6. మాయామాళవగౌళ : ఇది సర్వదోషరహితము గనుక పురందరదాసులవారిచే సంగీతాభ్యాసకులకు నారంభమున బోధింపబడు స్వరావళిని బోధించుటకై యుపయోగింపబడినది. గాంధార నిషాదములు జీవస్వరములు.

7. గౌళిపంతు : 15-వ మేళమగు మాయామాళవగౌళ జన్యము. అవరోహణము వక్రము. 'రి మ ని' ఛాయా స్వరములు. తీవ్రశుద్ధమధ్యమ మిందు ప్రయోగింపబడి యిూ రాగభావమును వ్యక్తపరచును. అభ్యాసముచేత

నీ శుద్ధతీవ్రమధ్యమములయొక్క సరియగు ప్రయోగము నలవరచుకొనవలెను.

8. ఫరజు : ఇది 15-వ మేళజన్యము. అనేక వక్రసంచారములు గలది. గాంధారము న్యాసజీవస్వరము, దేశ్యరాగము, కైశికినిషాదము ఇందు ప్రయుక్తమగుటచే నిది భాషాంగరాగము.

9. సావేరి : ఇది 15-వ మేళజన్యము. మిగుల ప్రాచీన రాగము. గాంధార నిషాదములు అంతరగాంధార కాకలీనిషాదములకంటె తక్కువగ పల్కును. అనుభవజ్ఞులచే నెరుగవలెను. శ్రీ శ్యామశాస్త్రి "దురుసుగా" యను కీర్తనమును అనేక స్వరాక్షరప్రయోగములతో మిగుల సొగసుగా రచించిరి.

10. లలిత : ఇది 17-వ మేళమగు సూర్యకాంతజన్యము. ఇది ప్రాచీనరాగము. సులభమైు మిక్కిలి సొగసైన రాగము.

11. భైరవి : కర్ణాటకరాగములలో ఉత్తమమైనది. మిగుల ప్రాచీనమైనది. పచ్చిమిరియము ఆది అప్పయ్యగారి "విరిబోణి" వర్ణమును శ్రీ శ్యామశాస్త్రిగారి "కామాక్షి" యను స్వరజతియు నీ రాగమునకు సర్వోత్తమమైన లక్ష్యములు. వీనియందు నీ భైరవిరాగము సూక్ష్మ

భావములన్నియు కననగును. ప్రతి సంగీతవిద్యార్థియు నీ భైరవి స్వరజతి నభ్యసింపవలెను.

12. మాంజి : ఇది ఛాయాంగములనబడు సంకీర్ణ రాగములలో చేరినది. ఈరాగస్వరూపమును విద్వాంసులయొద్ద బాగుగా దెలియవలెను. ఇది కరుణారసప్రధానము. గోపాలకృష్ణభారతి తన నందనారు చరిత్రములో "వరుహాలామో" అను కీర్తనమున ఈరాగపు స్వర సంచారములను అతిమనోహరముగ చిత్రించెను.

13. శ్రీరాగము : మొదటి తరగతి ఘనరాగములలో నొకటి. ఇది మంగళకర రాగములలో నొకటి. 'రి ని' లు జీవస్వరములు. "ప ద ని ప మ" యను సకృత్ప్రయోగము కొన్ని గేయ ఫణుతులందు గలదు.

14. ఆనందభైరవి: శ్రీ శ్యామశాస్త్రి కీర్తనములచే నలంకృతమై ప్రసిద్ధి నందిన దీ రాగము. ఈరాగ కీర్తనములలో శ్రీ శ్యామశాస్త్రిగారు దీని సంపూర్ణ స్వరూపమును మూర్తీభవింప జేసిరి. ఈకీర్తనముల చిట్టస్వరములు స్వరసాహిత్యములును కర్ణాటక సంగీత విశేషములు. అంతరగాంధార కాకలీనిషాదములు కొన్ని విశేషప్రయోగములో వచ్చును. దీనికి పంచశ్రుతి ధైవతము ఆరోహణమందు వచ్చును. దీనికి మంద్ర స్థాయి నిషాదముకంటె క్రింద సంచారము లేదు.

15. ముఖారి: ఇది దైన్యభావమును తెల్పు రాగము. "ప ద స - ప ని ద మ" అను ప్రయోగములందు చతుశ్రుతి ధైవత ప్రయోగము గలదు. సుబ్బరాయ శాస్త్రిగారి "ఏమనినే" యను కీర్తన మిగుల రసవంతమైనది.

16. మధ్యమావతి: ఈరాగమున 'రి మ ని' జీవన్యాస స్వరములు. ఇదియు నొక మంగళకరరాగము. దోష నివృత్తికై పాటకచేరి చివర తరచుగా పాడబడును. తమిళ దేశమున శ్రీ శ్యామశాస్త్రులవారి "పాలించు కామాక్షి" యను కీర్తనమును సాంప్రదాయశుద్ధముగ రసవంతముగ పాడగల్గినవాడే మంచి విద్వాంసుడను ప్రతీతి కలదు.

17. ఆభేరి: శ్రీ త్యాగరాజస్వామి "నగుమోము" అను కీర్తనము ననుసరించి ఈరాగము 22-వ మేళమగు ఖరహరప్రియజన్యమని యెంచబడుచున్నది. 'గ మ ని' అనునవి జీవస్వరములు. ప్రత్యాహత గమకములు ఈరాగరంజకత్వమును పెంపొందింప చేయును.

18. కాంభోజి: సంగీత రత్నాకరములోను, సంగీత మకరందములోను ఉదహరింపబడిన రాగము. సర్వ సాధారణముగ గానము చేయబడు రక్తిరాగము. "రి ప మ గ సా, ద మ గ సా, ధ గ రి స" అను స్వరప్రయోగములు సామాన్యములు.

19. యదుకులకాంభోజి: 28–వ మేళమగు హరికాంభోజి జన్యములలో మిగుల హృదయ ద్రావకమగు రాగము. మధ్యమ ధైవతములు ఛాయాస్వరములు. శ్యామశాస్త్రి గారు సొగసైన స్వరజతిని ఈ రాగమున రచించిరి.

20. నాటకురంజి: ఉభయవక్ర సంపూర్ణ రాగము. 'మ గ స' ప్రయోగము రాగచ్ఛాయను తెలుపును. ప్రాచీన విద్వాంసులు దీని నెక్కువగా గానము చేసెడివారు. ఈ కాలమున దీని వాడుక చాలా తక్కువైనది.

21. కేదారగౌళ: వాగ్గేయకారకులందరు కీర్తనాదుల రచించిన అతిసామాన్యరాగము. ఇది 28–వ మేళజన్యము లలో సులభమయినది. 'రి మ గ రి'–'రి గ రి స' రంజకమైన ప్రయోగములు.

22. శంకరాభరణము: వాగ్గేయకారకులందరు రసవంతము లగు గేయఫణుతుల రచించిన ప్రాచీనరాగము. 'స ని ప,' 'స ని ద ని ప' అనునవి యపూర్వ ప్రయోగములు.

23. బేగడ: 29–వ మేళమగు శంకరాభరణజన్యము. శ్రీ త్యాగరాజస్వామికిని, పట్నము సుబ్రహ్మణ్య అయ్యరుగారికిని మిగుల యభిమానరాగ మని వాడుక. ఇందు మధ్యమము శుద్ధమధ్యమమునకంటె కొంచెము హెచ్చుగను, నిషాదము కాకలి కంటె కొంచెము

తక్కువగాను పట్టబడును. అందుచే నీరాగముయొక్క ప్రత్యేకత తెలియవచ్చును. శ్యామశాస్త్రిగారు ఈ రాగమున నొక వర్ణమును రచించిరి.

24. జనరంజని: 29-వ మేళజన్యములలో రంజకమైన రాగములలో నొకటి. వాగ్గేయకారులు ఈ రాగమున కీర్తనాదులను రచించిరి. "ప ద ప ని స" అను వక్రప్రయోగము ఈ రాగ రంజకతను పెంపొందించును. ఈ రాగ కీర్తనలకు సొగసైన చిట్టస్వరములు గలవు.

25. వరాళి : 39-వ మేళకర్త ఘనపంచకములో నొకటి. ఈ రాగములోని శుద్ధగాంధార ప్రయోగమును విశేష సంచారములను గురువునొద్ద యభ్యసింపవలెను. కరుణ రసరాగము.

26. పూరికల్యాణి : 23-వ మేళమగు గమనశ్రమ జన్యము. 'ప ద స' అను ప్రయోగము సకృత్తుగ వచ్చును. 'గ మ ద మ గ' అను ప్రయోగమున ధైవతము చతుశ్రుతికంటె కొంచెము తగ్గియుండును. పూర్వకల్యాణి, పూర్వీకల్యాణి యను నామములతో దేశ్య రాగముగ వ్యవహరింపబడుచున్నది.

27. చింతామణి : 56-వ మేళమగు షణ్ముఖప్రియజన్యము. ఇది ఉభయవక్రరాగము. 'ప ద ని స' యను ప్రయోగమున చతుశ్రుతి ధైవతము వచ్చును. అందుచే నిది

భాషాంగరాగము. 'రి మ ద ని' ఇవి జీవస్వరములు. 'ప రి గ రి' రక్తిప్రయోగము. శ్రీ శ్యామశాస్త్రిగారు మాత్రమే ఈ రాగమున కీర్తనమును రచించిరి.

28. కల్యాణి : అతిసామాన్యముగ వాడుకలోనున్న ప్రతి మధ్యమరాగము. అనేక జన్యరాగములు గలది. 'గగ దద నిని' అను మధ్యమ వర్జ్యప్రయోగములు, పంచమ షడ్జరహితప్రయోగములు ఈ రాగరంజకతను పెంపొందించును. శ్రీ శ్యామశాస్త్రిగారు ఒకే ధాతువుతో రెండు కీర్తనముల రచించిరి. "బిరాన వరాలిచ్చి" తెలుగులోను, "హిమాద్రిసుతే" సంస్కృతములోను రచించిరి.